క్లుప్తంగా

స్వచ్ఛతా కార్యక్రమాలు
మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వరకు విద్యార్థులు, వలంటీర్లు స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాలని ఎంవీఎస్ ప్రిన్సిపాల్ పద్మావతి పేర్కొన్నారు. ఈమేరకు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు రాఘవేందర్, స్వరూప్, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం
మహబూబూనగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని తిరుమల హిల్స్ వద్ద ఉన్న ఎస్టీ బాలికల గురుకులలో అతిథి అధ్యాపక పోస్టులు కామర్స్, హిస్టరీ, ఎకానమిక్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల వారు ఈనెల 29న నిర్వహించే డెమోకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సంగీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 7901097704 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

హరీశ్వర్‌రెడ్డికి నివాళి
జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి మరణం పట్ల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పార్థివదేహంపై పూలమాలలు ఉంచి నివాళి అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యే మహేశ్ రెడ్డికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
మహమ్మదాబాద్: పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అంత్యక్రియలకు గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత
అడ్డాకుల: నిజాలాపూర్ గ్రామానికి చెందిన బిందుకు సీఎం సహాయనిధి ద్వారా రూ.40వేల చెక్కు మంజూరైంది. శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నాసాగర్‌లోని తన నివాసంలో బిందు కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జి.ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్ తదితరులు ఉన్నారు.

పరిశీలకుడిగా ప్రసాద్
జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిశీలకునిగా కాశపోగుప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు విజయరావు నియామక పత్రం అందజేశారు.

చేపపిల్లల విడుదల
అడ్డాకుల: గుడిబండ పెద్ద చెరువులో శనివారం ఎంపీటీసీ శకుంతల సమక్షంలో 56 వేల చేప పిల్లలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వదిలారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, దండు వెంకటయ్య, భరత్, బాలకృష్ణ, లక్ష్మయ్య ఉన్నారు.
దేవరకద్ర: మండలంలోని అడవి అజిలాపూర్ చెరువుల్లో శనివారం చేపపిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వెంకట్రాములు, శ్రీను, రాంచంద్రయ్య, వెంకటేశ్, అంజనేయులు, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి పింఛన్ల అందజేత
అడ్డాకుల: బలీదుపల్లికి చెందిన గాజుల రజియాబేగం, ముష్టి బాలరాజులకు ప్రభుత్వ ఆసరా పింఛన్ మంజూరు కాకపోవడంతో జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి తన సొంత డబ్బులతో శనివారం చెరో రూ.2వేల చొప్పున బీఆర్‌ఎస్ నాయకులతో అందజేయించారు. ఎంపీటీసీ గణేష్, శ్రీధర్, రాజవర్ధన్‌రెడ్డి, నర్సింహ్మ, శివ పాల్గొన్నారు.

కబడ్డీ విజేత మూలమల్ల
అడ్డాకుల: మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించగా మూలమల్ల విజేతగా నిలిచింది. శనివారం రాత్రి జరిగిన తుది పోరులో మరికల్ జట్టుపై గెలిచి మూలమల్ల జట్టు గెలిచింది. అడ్డాకుల జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు జెడ్పీటీసీ సభ్యుడు, దాత ఎస్.రాజశేఖరరెడ్డి షీల్డ్‌లతో పాటు నగదును అందజేశారు. విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, రైతు బంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కోఆప్షన్ ఖజాఘోరీ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి
మహబూబ్‌నగర్ రూరల్: బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ మహిళా గౌరవ అధ్యక్షురాలు వనజ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించాలని కోరుతూ బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జ్యోతిరావు పూలే విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్, రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్, రిటైర్డ్ డిప్యూటీ డీఇఓ భాస్కరయ్య, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి
మహబూబ్‌నగర్ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమ్మెకు మద్దతుగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పశుపతికుమార్ పాశ్వాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జై భీమ్ సైనిక్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తం, రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధీర్, శరత్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నిమజ్జన సందోహం


జడ్చర్ల నేతాజీ చౌరస్తాలో వినాయకులకు స్వాగతం పలుకుతున్న వీహెచ్‌పీ బృందం


నాగసాల వద్ద నిమజ్జనంలో పాల్గొన్న ఎస్పీ నరసింహ


కోలాటం ఆడుతున్న మహిళ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి, కావేరమ్మపేట, జడ్చర్ల, నాగసాల, బూరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగసాల చెరువు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్‌ల సహాయంతో నిమజ్జనం కొనసాగించారు. కాగా కొందరు భక్తులు మీనాంబరం వాగు వద్ద నిమజ్జనాలు చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజీచౌరస్తాలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథులకు స్వాగతం పలికారు. సిగ్నల్‌గడ్డపై ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.


చిన్న రథాలతో వినాయకుల ఊరేగింపు

శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే
వినాయక నిమజ్జనం పురస్కరించుకుని ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి ఉత్సవ కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేతాజీ చౌరస్తాలో స్వాగత మండపం వద్ద ఆయన వేడుకల్లో పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 9వ వార్డు పరిధిలోని భాగ్యనగర్‌కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని శనివారం అర్ధరాత్రి జూరాల ప్రాజెక్టుకు తరలించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రాంగోపాల్‌నాయక్, సుదర్శన్‌యాదవ్, ఆది నారాయణ, డా.ప్రతాప్‌రెడ్డి, బుగ్గన్న తదితరులు పాల్గొన్నారు.
అదేవిధంగా వేలంలో వినాయక లడ్డూను డాక్టర్ ప్రతాప్‌రెడ్డి దంపతులు రూ.32 వేలకు, కలశాన్ని ఆదినారాయణ దంపతులు రూ.16 వేలకు దక్కించుకున్నారు.
నవాబుపేట: గ్రామాల్లో గణపయ్య పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు.
రాజాపూర్: తిర్మలాపూర్ శివాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడు శనివారం నిమజ్జనానికి తరలాడు. ఈసందర్భంగా భక్తులు ఆటపాటలతో ఊరేగింపు చేపట్టారు. అదేవిధంగా మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సిములు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.
దేవరకద్ర: మండల కేంద్రంలోని పలు వాడల్లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహాలకు శనివారం రాత్రి ఘనంగా పూజలు నిర్వహించారు. అన్ని మండపాల వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలను పంపిణీ చేశారు.
జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): వినాయకుని ఆశీసులతో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్ అన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మండపంలో శనివారం రాత్రి కలెక్టర్ సతి సమేతంగా పూజలు చేశారు. కార్యదర్శి రామకృష్ణ, చంద్రయ్య, కాశన్న తదితరులు పాల్గొన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ అన్నారు. కొత్తగంజ్‌లో ఈ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదానం చేశారు.

గణపతి లడ్డూ రూ.2.65 లక్షలు



జడ్చర్ల టౌన్: వినాయక ఉత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర కాలనీ వినాయకుడి వద్ద శనివారం నిర్వహించిన వేలంలో రూ.2.65 లక్షలకు సురేష్ అనే భక్తుడు లడ్డూను దక్కించుకున్నాడు. మున్సిపాలిటీలో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. అదేవిధంగా ఇదే మండపం వద్ద కలశాన్ని మరో భక్తుడు రాజేందర్‌రెడ్డి రూ.77వేలకు దక్కించుకున్నారు. ఆయా మంటపాల్లోనూ శనివారం లడ్డూవేలం సాగింది. లక్ష్మీ వెంకటేశ్వర ఎంప్లాయిస్‌కాలనీలో శనివారం రాత్రి వినాయక మండపం వద్ద వేలం పాటలో గంట వంశీధర్ రెడ్డి రూ.2.5వేల116లకు లడ్డూను దక్కించుకున్నారు. అదే మండపంలో చిన్న లడ్డూ సామరాజేష్‌గౌడ్ రూ.71,116లకు దక్కించుకున్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో శనివారం పలు వినాయక మండపాల వద్ద పూజల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. తమ ఆధ్వర్యంలో రూ.50లక్షలతో తెలంగాణ చౌరస్తా సమీపంలో గణేష్ భవన్ నిర్మించినట్లు వివరించారు. నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముడా చైర్మన్ గంజి వెంకన్న, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మోహన్, కౌన్సిలర్లు షబ్బీర్, కిషోర్, పాల్గొన్నారు.

పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ
ఎస్పీ నరసింహ జడ్చర్లలో వినాయక నిమజ్జనాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి అపశ్రుతి చోటుచేసుకోకుండా ఉండేందుకు జాగ్రత్తలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచనలు చేశారు.


జిల్లా కేంద్రం భాగ్యనగర్‌కాలనీలో నిమజ్జన ఏర్పాట్లు


వినాయకుల ఊరేగింపులో భక్తుల సందడి


కోలాటాలు వేస్తున్న మహిళలు, పాల్గొన్న వైస్‌చైర్మన్ దోరేపల్లి లక్ష్మి


ఊరేగింపులో ఖడ్గాలు చదువుతున్న వీరశైవబలిజ గురువు, చిత్రంలో ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి


సెల్ఫీ తీసుకుంటున్న యువతి


జిల్లాకేంద్రంలో పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


కోలాటం వేస్తున్న మహిళలు

ఎమ్మెల్యే సొంత ఖర్చులతో రోడ్లు
నవాబుపేట: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సొంత ఖర్చులతో గ్రామాలకు రోడ్లు వేసే కార్యక్రమం చేపట్టినట్లు జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు తెలిపారు. శనివారం కిషన్‌గూడ, గుబ్బడిగుచ్చాతండా, ఆర్ సీపూర్ తండా వరకు 6 కిలోమీటర్ల మట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, రైతుబంధు మండల చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, కోఆప్షన్ తాహేర్, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరికలు
జడ్చర్ల టౌన్: బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ సీతారాం జవహర్ శనివారం జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీలో చేరాడు. పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు జితేందర్‌రెడ్డి ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్మీ రిటైర్డ్ అధికారి కొండయ్య, రాము, లింగన్నగౌడ్, నర్సింగ్‌రావు, వెంకటయ్య, శేఖర్‌గౌడ్, రాంచంద్రయ్య, మహేష్ తదితరులు సైతం పార్టీలో చేరారు. కుమ్మరి రాజు, నాగరాజు, సాహితీరెడ్డి ఉన్నారు.

బదిలీ చేపట్టాలి
జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఇంటర్, సాంకేతిక విద్య, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సాధారణ బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ బి. వెంకటయ్య డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బదిలీల షెడ్యుల్ ప్రకటించిన వారం రోజుల్లో పూర్తి అయ్యేటట్లు అధికారులకు సహకరిస్తామని తెలిపారు.

పరామర్శ..
అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన బొక్కలపల్లి సాయిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి పరామర్శించారు. సాయిరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

కల్యాణలక్ష్మి పేదలకు వరం
రాజాపూర్: కల్యాణ లక్ష్మి పేదలకు వరమని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో మాట్లాడారు. సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

సన్మానం
మిడ్జిల్: జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తెలంగాణ విశ్వకర్మ సమ్మాన్ యోజన చైర్మన్ తల్లోజు ఆచారిని శనివారం మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, తిరుపతి, భాస్కర్, విష్ణు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పోలీస్ సురక్ష కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ అంశాలపై వివరించారు. ఎస్‌ఐ శివనాగేశ్వర్ నాయుడు, ప్రిన్సిపాల్ వెంకటయ్య, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

పీయూలో పందుల తరలింపునకు చర్యలు
మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ నుండి పందులను తరలించేందుకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గురులింగం పేర్కొన్నారు. పీయూలో పలు ప్రాంతాల్లో పందుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో అవి హాస్టల్ వద్ద సంచరిస్తున్నాయని, పూల గార్డెన్‌లు, లాన్‌లను నాశనం చేస్తున్నాయన్నారు. త్వరలో న్యాక్ కమిటీ పీయూలో పర్యటించనున్న నేపథ్యంలో పందులను తరలించాలన్న వినతి మేరకు ఆయన పీయూలో పలు ప్రాంతాలను పరిశీలించారు. పందుల యజమానులకు సోమవారంలోపు సూచిస్తామన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



మహబూబ్‌నగర్ రూరల్: పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ కె.రాజేశ్వరి అన్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని 37వ వార్డు సద్దలగుండులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ పద్మ పాల్గొన్నారు.

గుర్రం జాషువా జయంతి
హన్వాడ: మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం బుద్ధారామ నిర్మాణకమిటీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. జాషువా సాహితీ సేవలను కొనియాడారు. అంతకు ముందు జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు. కమిటీ జిల్లా అధ్యక్షుడు బాలకిష్టయ్య, నాయకులు నాగయ్య, ప్రవీణ్‌కుమార్, జంబులయ్య, గోపాల్, వసంత, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల పార్టీ కాదు
భూత్పూర్: కాంగ్రెస్ పేదల గురించి ఆలోచించే పార్టీ కాదని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని కొత్తూర్, ఏవీఆర్ కాలనీల్లో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ, ఏవీఆర్ కాలనీలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. కొత్తూర్‌లో 157 మందికి ఇళ్ల పట్టాలు, ఆరుగురుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ వాళ్ల కడుపు మాత్రమే నింపుకొనే పార్టీ అని విమర్శించారు. ఆరు గ్యారంటీ స్కీంలు మోసపూరితమన్నారు. మత్స్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై పూర్వ కాలంలో నిర్మించిన శ్రీరామ లింగేశ్వరాలయం గుప్త నిధుల వేటలో ధ్వంసం కావడంతో పునర్నిర్మాణానికి ఏర్పాటైన నూతన కమిటీ సభ్యులు శనివారం అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుట్టపైకి వచ్చి ఆలయాన్ని పరిశీలిస్తానని ,ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ నూతన అధ్యక్షుడు అస్కని నరేందర్ సాగర్‌ను సత్కరించారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, భాస్కర్‌గౌడ్, కొండయ్య, యాదయ్య శెట్టి, జమీర్, శెట్టి శ్రవన్, కురుమూర్తి ఉన్నారు.



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దుండగులను అరెస్టు చేయాలి
మహబూబ్‌నగర్ రూరల్: దళిత ఉప సర్పంచ్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోహన్‌లు ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. పాత కేసు గురించి మాట్లాడాలని పిలిచి మన్యంకొండ దేవస్థానం వద్ద మనికొండ కి చెందిన కంజెరి శివ, దామరగిద్ద మండలం పిడంపల్లి గ్రామానికి చెందిన కంచెరి హన్మంతు, కంచెరి శేఖర్, పులిమామిడి ఆంజనేయులుతో పాటు మరో 15 మంది పిడంపల్లి ఉప సర్పంచ్ ఉషనప్పపై దాడి చేశారని పేర్కొన్నారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

సెల్ ఫోన్ల అప్పగింత
చిన్నచింతకుంట: పేరూరు గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్, గూరకొండకి చెందిన శివయ్యగౌడ్ రెండు నెలలక్రితం సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వాటిని గుర్తించిన పోలీసులు శనివారం చిన్నచింతకుంట స్టేషన్‌లో బాధితులకు అప్పగించారు.

రాయితీ గొర్రెల కోసం నిరసన
అడ్డాకుల: మండల కేంద్రంలో శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపరులు నిరసన దీక్ష చేపట్టారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు చెల్లించినా జాప్యం చేస్తున్నారని అన్నారు. డీడీలు కట్టిన వాళ్లలో కొందరికే గొర్రెలను పంపిణీ చేశారని అన్నారు. చాలామంది అప్పులు తెచ్చి డీడీ కట్టి ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. తహసీల్దార్ ఘన్సీరాంకు వినతిపత్రం అందజేశారు. యాదవ సంఘం అధ్యక్షుడు భీమన్నయాదవ్, తిరుపతయ్య యాదవ్, కురుమూర్తి, చందు, బాలరాజు, శ్రీశైలం యాదవ్, నాగరాజు ఉన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు
మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. ఓపెన్ ప్లాట్లు, నాలాలు మురికి కూపాలుగా మారిన వైనంపై 'అమ్మో.. దోమ!' శీర్షికన 'సాక్షి'లో ఈనెల 22న కథనం ప్రచురితమైన విషయం విదితమే. స్పందించిన అధికారులు తక్షణమే కార్యాచరణ చేపట్టారు. రెండోరోజు శనివారం వివిధ ప్రాంతాల్లో కాల్వలను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

తప్పుల్లేని ఓటరుజాబితా రూపొందించాలి


మహబూబ్‌నగర్ రూరల్: ఓటరు నమోదు దరఖాస్తులను పరిశీలించి తప్పుల్లేని జాబితా రూపొందించాలని ఆర్డీఓ అనిల్‌కుమార్ ఆదేశించారు. శనివారం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ధ్రువీకరణ పత్రాలు, సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. జాబితా రూపకల్పనలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారం తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్ నాగార్జున, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌గోపాల్, గిర్దావర్ చైతన్య ఉన్నారు.

అప్రమత్తతతో బస్సులు నడపాలి
మహబూబ్‌నగర్ క్రైం: ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చాలా జాగ్రత్తగా బస్సులు నడపాలని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలో ఏనుగొండ చైతన్య స్కూల్ ఆవరణలో పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఉద్యోగాలు పెంచాలి
మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయం వద్ద పలువురు నిరుద్యోగ అభ్యర్థులు టీఆర్టీలో ఉద్యోగాలు పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నరేష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.